పేదల అభివృద్ధే మా ఎజెండా

మేయర్‌కు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలి

- ఆ నాలుగు పార్టీలతో పొత్తులుండవ్
- భావసారూప్య పార్టీలతో చర్చలు :

టీయూడబ్ల్యూజే మీట్ ది ప్రెస్‌లో ఉత్తమ్ వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మెట్రో రైలు, ఔటర్‌రింగ్ రోడ్, హైటెక్ సిటీ, ఫ్లైఓవర్స్, అందమైన రహదారులను అభివృద్ధి చేయడమే అభివృద్ధి కాదని, బస్తీల్లో మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పించడమే నిజమైన అభివృద్ధి అని టీపీసీసీ అధ్యక్షులు ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు.అందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని చెప్పారు. గ్రేటర్ ఎన్నికల్లో పేదల సమస్యలను ఎజెండాగా చేస్తామన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ యూనియర్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(టీయూడబ్ల్యూజే) నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ఉత్తమ్ మాట్లాడారు. గ్రేటర్‌లో వంద సీట్లు గెలుస్తామంటున్న టీఆర్ఎస్ మేయర్‌కు ప్రత్యక్ష ఎన్నికలను ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నిం చారు. ఆ పార్టీ మాటలకే పరిమితమవుతుందన్నారు. ఎన్నికల తర్వాతగానీ, ఎన్నికలకు ముందుగానీ టీఆర్ఎస్, టీడీపీ, బీజేపీ, ఎంఐఎం పార్టీలతో ఎలాంటి పొత్తులు ఉండవని స్పష్టం చేశారు. అయితే భావసారూప్యత కలిగిన పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని ఒకటీ, రెండు రోజుల్లో చర్చలు కొలిక్కి వచ్చే అవ కాశం ఉందని తెలిపారు. పాత బస్తీలో ఎంఐఎం, కొత్త బస్తీలో టీఆర్ఎస్‌తోనే తమ పార్టీకి పోటీ ఉంటుందన్నారు. ఎంఐఎం, బీజేపి పార్టీలు చీకటి ఒప్పందం చేసుకున్నాయన్నారు. కేటీఆర్ ఓ బచ్చా అయన వ్యాఖ్యలపై స్పందించాల్సిన పని లేదని, సీఎం వంద సీట్లు గెలుస్తామని, గెలువకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తానంటే అప్పుడు స్పందిస్తామన్నారు. రాష్ట్రంలో అరాచక, బెదిరిం పుల పాలన కొనసాగుతోందని విమర్శించారు. అందువల్లనే పార్టీ ఫిరాయి ంపులు జోరందుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయింపులు ఇంత స్థాయిలో ఉంటాయని తాను ఊహించలేదన్నారు. తమ పార్టీ నుంచి ఫిరాయిం చిన నేతలకు రీ ఎంట్రీ లేదన్నారు. హైదరాబాద్‌ను డల్లాస్, ఇస్తాంబుల్ చేస్తా మన్న కేసీఆర్...నగరంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించలేకపోయారని ఎద్దేవా చేశారు. అనంతరం ఏఐసీసీ అధికార ప్రతినిధి మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ మెగా అవినీతిని బయటపెడుతామని చెప్పారు. తెలం గాణలో 1200 మంది అమరవీరులు మరణిస్తే వారిని గురించి పట్టించు కోలేదని విమర్శిం చారు. టీపీసీసీ అధికార ప్రతినిధి మల్లు రవి మాట్లాడుతూ వార్డుల రిజర్వేషన్లు అశాస్త్రీయంగా చేసిందన్నారు. ఓటమి భయంతోనే అధికార పార్టీ కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లే రవికుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి క్రాంతికిరణ్‌లు పాల్గొన్నారు.

పాఠశాల సెప్టిక్ ట్యాంక్‌లో వ్యక్తి మృతదేహం

నవతెలంగాణ-కందుకూరు

పాఠశాల సెప్టిక్ ట్యాంకులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం బయటపడిన ఘటన రంగారెడ్డి జిల్లా కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగుజూసింది. కందుకూరు సీఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం.. బేగంపేట్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వర్డ్ అండ్ డీడ్ హైస్కూల్ సెప్టిక్ ట్యాంక్‌లోని మురుగుని మోటర్ ద్వారా బయటికి తీయడానికి పారిశుధ్య కార్మికుడు సంపు తెరిచాడు. అందులో శవం కనిపిం చడంతో వెంటనే పాఠశాల ఉపాధ్యాయులకు తెలిపాడు. వారు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిం చారు. మృతదేహం బాగా కుళ్లిపోయి ఉంది. బండరాయితో తలపై బాది చనిపోగానే శవాన్ని సెప్టిక్ ట్యాంక్‌లో వేసి ఉంటారని, ఈ ఘటన 20 రోజుల క్రితం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మృతుని వయసు సుమారు 35 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికీ తరలించారు.

SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LTD.

Tender Notice

TSSPDCL intends to procure (i) Single Phase Pre paid Meters (ii) Three Phase Pre-paid Meters and (iii) 25KVA Single Phase CSP Aluminium wound Distribution Transformers on e-procurement platform. For further details regarding detailed tender Notification, specification and digital certificate please visit www.tssouthernpower.com and www.eprocurement.gov.in

Phone : 040-23431448, 1033, 1360, 1035,
Fax : 040-23431034.
Email ID: cgmpmm@tssouthernpower.com

Sd/-
(M. BALARAJU)
CHIEF GENERAL MANAGER (P&MM)

తెలంగాణ ప్రభుత్వము
రహదారులు & భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

1. ఎస్‌ఈసి నిట్ నం.1415/కెఎంఎస్‌ఆర్ 60/డిసిఇ/ఇఇ-ఆర్/డిఇఇ3/ఏఇఇ/2015-16 తేది: 12.1.2016 ఆధారంగా (ఆర్& బి) శాఖలో ఖమ్మం జిల్లాలో ప్లాన్ (ఎండిఆర్) క్రింద ఒక బ్రిడ్జిపని కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. 2. టెండరుదారులు టెండరు షెడ్యూల్సును ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in నుండి 18.1.2016 సా.4.00గం.ల తరువాత నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్లు స్వీకరించుటకు చివరి తేది 2.2.2016న లేదా ముందుగా మ.3.30గం.ల వరకు. 3. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఇంజనీరు-ఇన్-చీఫ్
(ఆర్& బి) స్టేట్ రోడ్స్& సిఆర్ఎన్.

DIPR No.2270/CL/ADVT/1/1/2015-16

తెలంగాణ ప్రభుత్వము
రహదారులు & భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఇ-నిట్ నం. 1/ఇఎస్‌సి(ఆర్)/ఎండికె/ఇఇ(ఆర్)/డిఇఇ6/ఎఇఇ/ఎండికె//2015-16, తేది: 11.01.2016. మెదక్ జిల్లాలో నాన్-ప్లాన్ 2015-16 క్రింద 2 రోడ్ పనులు (1పని4వ& 1పని 5వ పిలుపు) & నాన్-ప్లాన్ 2015-16క్రింద మూడు బ్రిడ్జి పనులు, ప్లాన్ క్రింద ఒక బ్రిడ్జి పని (1 పిలుపు) కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం పై ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరుదారులు ఇ-మార్కెట్ ప్లేస్ అనగాwww.eprocurement.gov.in నుండి టెండరు షెడ్యూల్సును డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: రోడ్డు పనులు& మూడు బ్రిడ్జి పనుల కొరకు **27.01.2016** మ.3.30గం.ల వరకు., 2 బ్రిడ్జి పనుల కొరకు **30.01.2016** మ.3.30గం.ల వరకు. తదుపరి వివరాల కొరకు: www.eprocurement.gov.in.

సం/- ఇంజనీరు-ఇన్-చీఫ్
(ఆర్& బి) స్టేట్ రోడ్స్& సిఆర్ఎన్.

DIPR No.2267/CL/ADVT/1/1/2015-16

యూటర్న్‌కు కేరాఫ్ అడ్రస్

మోడీ, కేసీఆర్‌పై దిగ్విజయ్ నిప్పులు

- ఇద్దరు చంద్రులు మేడ్‌ఫర్ ఈచ్ అదర్
- నవాజ్ మనవరాలి పెళ్లికి..

మోడీ, దావుద్ వెళ్లారని ఆరోపణ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇచ్చిన వాగ్దానాలపై యూటర్న్ తీసుకోవడంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దిగ్విజయ్‌సింగ్ నిప్పులు చెరిగారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్ర విభజన తర్వాత కేసీఆర్, చంద్రబాబునాయుడు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుని ఇప్పుడు మాత్రం మేడ్‌ఫర్ ఈచ్ అదర్‌గా మారిపోయారని ఎద్దేవా చేశారు. బుధవారం గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జాతీయ కార్యదర్శి రామచంద్ర కుంతియా, ప్రతిపక్షనేత కేజానారెడ్డి, మండలి ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ, ఎంపి వి హనుమంతరావుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పాకిస్థాన్ ప్రధానమంత్రి నవాజ్ షరాఫ్ మనవరాలి వివాహానికి అండర్ వరల్డ్ డాన్ దావుద్ ఇబ్రహీం, ప్రధాన మంత్రి మోడీ హాజరుకావడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాకిస్థాన్ పర్యటన జరిగిన తరువాత పఠాన్‌కోట్‌లోని సైనిక విమానశ్రయంపై తీవ్రవాదులు దాడి చేయడం దారుణమన్నారు. ఈ దాడిపై ఎన్ఐఏ దర్యాప్తును పంజాబ్ ప్రభుత్వం వ్యతిరేకించడం పట్ల తమకు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. పఠాన్‌కోట్‌పై దాడిపై, దానితో సంబంధం ఉన్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్పీ సల్వీందర్‌సింగ్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అవినీతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ అవినీతికి పాల్పడిన అంశాన్ని మోడీ పట్టించుకోవడం లేదన్నారు. టెండర్లు పిలువకుండా రూ 10వేల కోట్ల కాంట్రాక్టులు ఎలా అప్పగించారని ఆరోపించారు. బిజెపి పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాంగ్రెస్‌లో టిఆర్ఎస్‌ను విలీనం చేస్తానని సోనియాగాంధీతో చెప్పిన కెసిఆర్ ఆ తర్వాత మాట తప్పారని చెప్పారు. కాంగ్రెస్ నేతలను ప్రలోభాలకు గురి చేసి టిఆర్ఎస్‌లో చేర్చుకోవాలని కేసీఆర్ ప్రయత్నించి విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ నేతల నిబద్ధత కలిగిన వారని ప్రశంసించారు. హైదరాబాద్‌లో ఉన్న వారంతా ఇక్కడి వారేనని, వీరందరిని గతంలో వెళ్లిపోవాలన్న కేసీఆర్ ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని వారిపై ప్రేమ కురిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రెండు మూడు రోజుల్లో గ్రేటర్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక పూర్తి అవుతుందని ఆయన తెలిపారు.

కేటీఆర్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- తెలంగాణలో పుట్టిన బిడ్డలెవరూ హైద్రాబాద్‌లో సెటిలర్లు కారు
- కేసీఆర్‌వి 'త్రీ-డీ' ఊహలు
- ఎంఐఎం చర్యలను బయటపెడతా :
- టీడబ్ల్యూజేఎఫ్, హెచ్‌యుజే

'మీట్ ది మీడియా'లో రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'తెలంగాణలోని ఇతర జిల్లాల్లో పుట్టి హైదరాబాద్‌లో స్థిరపడిన వారు కూడా ఇక్కడ సెటిలర్లే...'అనే అర్థం వచ్చే రీతిలో వ్యాఖ్యలు చేసిన మంత్రి కేటీఆర్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, శాసనభ్యుడు ఎనుముల రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ గడ్డపై పుట్టిన బిడ్డలెవరూ హైదరాబాద్‌లో సెటిలర్స్ కారని ఆయన పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆంధ్ర ప్రాంత ప్రజల ఓట్లకు గాలం వేసేందుకే... తెలంగాణ గౌరవాన్ని మంటగలిపేలా కేటీఆర్ మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ కోసం గళం విప్పిన కవులు,కళాకారులు, మేధావుల విలువను తగ్గించే విధంగా మంత్రి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య (టీడబ్ల్యూజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యుజే) సంయుక్తంగా నిర్వహించిన 'మీట్ ది మీడియా' కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్.సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య సమన్వయకర్తగా వ్యవహరించారు.

గ్రేటర్ ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలిస్తేనే హైదరాబాద్‌లో అభివృద్ధి జరుగుతుందంటూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన తనయుడు కేటీఆర్ వ్యాఖ్యానించడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలంటూ ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. అధికార పార్టీ దిగజారుడు రాజకీయాలకు ఇది నిదర్శనమని విమర్శించారు. జీహెచ్ఎంసీ మేయర్‌గా టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థి విజయం సాధిస్తేనే హైదరాబాద్ విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో నగర ప్రజలు ఆలోచించి తీర్పునివ్వాలని కోరారు. గ్రేటర్ ఎన్నికలు ప్రధానంగా ఎంఐఎం - టీఆర్ఎస్, టీడీపీ-బీజేపీ కూటముల మధ్యే జరగనున్నాయని చెప్పారు. తాము పోటీ చేయని డివిజన్లలో టీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటేయాలంటూ మజ్లిస్ శాసనసభ్యులు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. తమ పార్టీకి ఓటేసిన వారికే ఇండ్లు కేటాయిస్తామంటూ వారు ఓటర్లను మభ్య పెడుతున్నారని విమర్శించారు. ఇందుకు సంబంధించిన అన్ని వివరాలు, సాక్ష్యాలను త్వరలోనే బయటపెడతానని చెప్పారు. నీళ్లు, నియామకాలతోపాటు పౌరులకు రక్షణ కల్పించటంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే ఎన్‌కౌంటర్లే ఉండబోవంటూ చెప్పిన కేసీఆర్ సీఎం పదవి చేపట్ట గానే బూటకపు ఎన్‌కౌంటర్లకు తెరతీశారని ఎద్దేవా చేశారు. మూసీ ప్రక్షాళన, మంచినీటి సరస్సుగా ట్యాంక్‌బండ్, వినాయక సాగర్, ఆకాశ హర్మ్యాలు, సచివాలయం తరలింపు, కళాక్షేత్రం, ఓయు భూముల్లో పేదలకు ఇండ్లు, స్కైవేలు తదితర హామీలు ఏమయ్యాయంటూ కేసీఆర్‌ను ప్రశ్నించారు. ఇలాంటి అంశాల్లో ముఖ్యమంత్రి 'త్రీ-డీ' చిత్రాలు ఊహించి గీయిస్తున్నారని, అదే విధంగా ప్రజల్ని భ్రమల్లో ముంచుతున్నారని ఎద్దేవా చేశారు. ఉమ్మడి రాష్ట్రం తరహాలోనే నిధుల కేటాయింపులో మళ్ళీ ఇప్పుడు వివక్ష మొదలైందని అన్నారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకే అధిక నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. మాటలు, పాటలు పాడటమే తెలంగాణ చరిత్రగా కొన్ని రాజకీయ పార్టీలు ప్రచారం చేస్తున్నాయని, సాయుధ రైతాంగ పోరాటంతోపాటు తెలంగాణ ఉద్యమ అమరులకు తగిన గౌరవం లభించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1969లోనే సీమాంధ్ర పెత్తనాన్ని ప్రశ్నించి, ఎదిరించిన తెలంగాణ ఉద్యోగి కృష్ణమూర్తి కేన్సర్ వ్యాధికి గురై మరణిస్తే ఇప్పటివరకు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు కేసీఆర్ ప్రభుత్వం ముందుకు రాలేదని విమర్శించారు. తెలంగాణ అమరుల కుటుంబాలను ఆదుకోవాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి 20 నెలలు దాటినా పూర్తి స్థాయిలో వారికి ఆర్థిక సాయం అందలేదని, కొన్ని చెక్కులు బౌన్స్ అయ్యాయని తెలిపారు. హెచ్‌యూజే అధ్యక్ష, కార్యదర్శులు ఇ.చంద్రశేఖర్, బివియస్ పద్మరాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు విజయానంద్, టీడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షులు రాంచందర్, కార్యదర్శులు నర్సింగరావు, సలీమా, హెచ్‌యూజే సీనియర్ నాయకులు నాగవాణి, పాండు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సంక్రాంతి పండుగ కొత్త కాంతులు నింపాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాలు సుఖ సంతోషాలతో జీవించడానికి, తెలంగాణ భూముల్లో బంగారు పంటలు పండటానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు దిగ్విజయంగా ముందుకు సాగేలా భగవంతుడు దీవించాలన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
జైళ్ల శాఖ
సంక్షిప్త టెండరు ప్రకటన

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్లగొండ మరియు మహబూబ్‌నగర్ జిల్లాలు కవరుచేయబడు హైదరాబాద్ రేంజ్‌లో వివిధ జైళ్లకు 01.04.2016 నుండి 31.03.2017 వరకు డైటరీ ఆర్టికల్స్, రామెటీరియల్స్ మరియు మిస్లేనియస్ ఆర్టికల్స్ సరఫరాచేయుట కొరకు ప్రతి జైలు కొరకు గుర్తించిన తేదీలలో దిగువ సెంట్రల్ ప్రిసన్స్, డిస్ట్రిక్ట్ సబ్ జైల్స్ ఆఫీసర్స్ యొక్క సూపరింటెండెంట్స్ ద్వారా సీల్డు టెండర్లు స్వీకరించబడును. డైటరీ ఆర్టికల్స్ ప్రధాన ఐటంలు- పప్పుదినుసులు, మిర్చి, మటన్, అగ్మార్క్ సర్టిఫికేషన్‌తో సన్‌ఫ్లవర్ ఆయిల్, కూరగాయలు, కోరియండర్ మొ॥ వంటి డైటరీ ఆర్టికల్స్ మరియు వాషింగ్ సోడా, బ్లీచింగ్ పౌడర్, కోకొనట్ ఆయిల్, ప్లాస్టిక్ కంటైనర్స్ మొ॥నవివాటితోపాటు మిస్లేనియస్ ఐటంలు, కాస్టర్ ఆయిల్, క్రియోసోట్ ఆయిల్ మొ॥వంటి ఫినాయిల్ తయారీదారుల కొరకు అవసరమైన ఐటంలు, వివిధ రంగుల డైస్ (ఐసిఐ), రోసిన్, కాస్టిక్ సోడా, సిలికేట్ ఆఫ్ సోడ, సోప్ రా మెటీరియల్స్ అనగా నీమ్ ఆయిల్, మొహవా ఆయిల్, కొకొనట్ ఆయిల్, సోప్ పెర్ఫ్యూమ్స్, సోప్ కలర్స్ మెటీరియల్స్ మరియు రా మెటీరియల్స్ ఆఫ్ బేకరీ ప్రొడక్ట్స్. ఇన్స్టిట్యూట్స్ పేరు& టెండర్లు స్వీకరణ చివరి తేది దిగువ విధంగా: 1) సూపరింటెండెంట్, సెంట్రల్ ప్రిసన్, చెర్లపల్లి: 12.02.2016, 2) సూపరింటెండెంట్, జిల్లా జైల్, నల్లగొండ: 13.02.2016. 3) సూపరింటెండెంట్, జిల్లా జైల్, సంగారెడ్డి: 15.02.2016. 4) సూపరింటెండెంట్, జిల్లా జైల్, మహబూబ్‌నగర్: 16.02.2016. 5) జిల్లా సబ్ జైల్స్ ఆఫీసర్, నల్లగొండ: 17.02.2016. 6) జిల్లా సబ్ జైల్స్ అధికారి, మెదక్, సంగారెడ్డి వద్ద: 18.02.2016. 7) జిల్లా సబ్ జైల్స్ అధికారి, రంగారెడ్డి: 19.02.2016. టెండర్ల పూర్తి వివరాల కొరకు సంబంధిత జైల్స్ సూపరింటెండెంట్ మరియు జిల్లా సబ్ జైల్స్ అధికారులను తమ ఆఫీసుల వద్ద నుండి పొందవచ్చును.

సం/- డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్
(హైదరాబాద్ రేంజ్), హైదరాబాద్.

DIPR No.2263/CL/ADVT/1/1/2015-16

తెలంగాణ గ్రామీణ బ్యాంకు
(FORMERLY DECCAN GRAMEENA BANK)
నిజాంపేట్ బ్రాంచ్
హైదరాబాద్ ఫోన్ : 040-65347999
బంగారు ఆభరణముల వేలం ప్రకటన

[illegible] 29-01-2016 (శుక్రవారం) మధ్యాహ్నం 12 గంటలకు [illegible]

S.No.	Name Address	A/C No.	Ornaments Total Weight
1	**E. JAGAN REDDY** S/o. Ram Reddy, H.No. 141, Quthbullapur Mdl., Nizampet, Hyd.	79025246394	Chain - 1 G.W. - 9.800 gms
2	**N. THIRUPATHI REDDY** S/o. N. Linga Reddy H.No. 470, Rajiv Gandhi Nagar, Bachupally, Hyd.	79025206598	Chain - 1 G.W - 18.700 gms
3	**N. THIRUPATHI REDDY** S/o. N. Linga Reddy H.No. 470, Rajiv Gandhi Nagar, Bachupally, Hyd.	79025206837	Black Bits Chain - 1 G.W - 23.200 gms
4	**J. BALAGURVI REDDY** S/o. J. Abbireddy H.No. 139/12, R.J. Nagar, Bachupally, Hyd.	79025226810	Nanthadu & Others G.W - 99.300 gms

BRANCH MANAGER

కరూర్ వైశ్యా బ్యాంక్
బంగారు నగల వేలం ప్రకటన

మా బ్యాంకు శాఖలయందు ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు వారి ఖాతాలకు బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణము పొందియున్నారు. లోన్ దరఖాస్తుల్లో సూచించిన చిరునామాకు నోటీసులు పంపించినా ఋణము తిరిగి చెల్లించనందువల్ల ఆభరణములను క్రింద కనబరిచిన బ్రాంచి ఆవరణములో జనవరి, 22 వ తేదీన మ:॥ 3.00 గం॥లకు వేలం వేయబడును.

క్ర. సం.	ఖాతాదారుని పేరు అడ్రస్	స్థూల బరువు (గ్రాంలలో)	రిజర్వ్ ధర (రూ.)	ధరావత్తు (రూ.)
	మియాపూర్ బ్రాంచి : సాయి రంగా థియేటర్ దగ్గర, కంది కాంప్లెక్స్, హైదరాబాద్ - 500 049, ఫోన్: 040-23045411, 23045422, సెల్: 8008998845			
1	ఎ. రామకృష్ణంరాజు, తండ్రి: సుబ్బరాజు, ఇ.నెం. 527, HMT స్వర్ణపూరి కాలనీ, మియాపూర్, హైదరాబాద్.	48.90	77,360/-	7,736/-
	నిజాంపేట్ బ్రాంచి: ప్లాట్ నెం. 21&22, గోకుల్ క్లాసిక్ అపార్ట్‌మెంట్స్, నిజాంపేట్, కుత్బుల్లాపూర్ (మం), హైదరాబాద్ - 500 090, ఫోన్: 040-23892640, 23892641			
1	కె. కృష్ణమోహన్, ఫ్లాట్ నెం. 101, కృష్ణ ఆర్కెడ్, 3" Left ఈశ్వర్ విల్లాస్ రోడ్, నిజాంపేట్, హైదరాబాద్.	251.50	5,00,000/-	50,000/-
2	డి. రమేష్, ఫ్లాట్ నెం. 45, సమంత నివాస్, బదారి లేఅవుట్, నిజాంపేట్, హైదరాబాద్.	9.00	15,000/-	5,000/-
3	సి. గీతా, ప్లాట్ నెం. 935, స్వామి అయ్యప్ప కో-ఆపరేటివ్ సొసైటీ, ఖానామెట్, మాధాపూర్, హైదరాబాద్.	433.00	7,50,000/-	75,000/-
4	కె. దివ్య, ఫ్లాట్ నెం. 204, ప్లాట్ నెం. 98 & 99, మహాలక్ష్మి రెసిడెన్సీ, నిజాంపేట్, హైదరాబాద్.	147.50	2,50,000/-	25,000/-
5	ఆర్. రాజేశ్వరి, ఫ్లాట్ నెం. 51, బృందావనిలయం, కోలన్ నారాయణరెడ్డి కాలనీ, Euro Kids, నిజాంపేట్, హైదరాబాద్.	42.50	60,000/-	10,000/-
6	వి. శేఖర్, డి.నెం. 3-83/1ఎ/2/1, సర్వే నెం. 241, సాయి నిలయం, ఈశ్వర్ విల్లాస్ రోడ్, నిజాంపేట్, హైదరాబాద్.	12.40	25,000/-	5,000/-
7	ఆర్. రామస్వామి, ఫ్లాట్ నెం. 203, సాయి రాఘవ టవర్స్, వసంతనగర్ గేట్ ఎదురుగా, హైదర్‌నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్.	65.00	1,20,000/-	12,000/-
8	[illegible], ఫ్లాట్ నెం. జి-3, రాయల్ పార్క్ అపార్ట్‌మెంట్స్, సత్య హైట్స్, రాజీవ్‌గాంధీనగర్, బాచుపల్లి, హైదరాబాద్.	40.80	50,000/-	5,000/-
9	సిహెచ్. రాధిక, ఫ్లాట్ నెం. 22, లక్ష్మి ఆకృతి నిలయం, ఫ్లాట్ నెం. 401, తిరుమలనగర్, నిజాంపేట్, హైదరాబాద్.	137.30	2,50,000/-	25,000/-
	బోయిన్‌పల్లి బ్రాంచి : ప్లాట్ నెం. 2, గోవింద్ టవర్స్, ఈస్ట్ హనుమాన్ నగర్, హనుమాన్ టెంపుల్ ఎదురుగా, బోయిన్‌పల్లి మెయిన్ రోడ్, బోయిన్‌పల్లి, హైదరాబాద్-39, ఫోన్: 040-27204777, 27204789			
1	[illegible], ఫ్లాట్ నెం. 12, ప్లాట్ నెం. 102, గాయత్రి నిలయం, మల్లికార్జున నగర్, ఫిరోజ్‌గూడ, హైదరాబాద్.	30.5	61,625/-	6,165/-
2	డి. వెంకమ్మ, ప్లాట్ నెం. 10, భీమ్‌రెడ్డి నగర్, బోయిన్‌పల్లి, హైదరాబాద్.	96.7	2,04,000/-	20,400/-

ముఖ్యమైన నియమ నిబంధనలు :

1. ఒక వేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.
2. ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది సా॥ 2.00 గం॥ల వరకు మాత్రమే స్వీకరించబడును.
3. విజయవంతమైన పాటదారుడు వేలం తేది సా॥ 5.00 గం॥లలోగా ధరావత్తు మినహా మిగిలిన మొత్తమును చెల్లించి, నగలను సొంత బాధ్యత వహించి పొందవలెను.
4. నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు పరిశీలించుకోవలెను. అందుకు బ్యాంకు బాధ్యత వహించజాలదు.
5. ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండా వేలమును పాక్షికముగాను, మొత్తంగాను రద్దు చేయుటకు అధికారము బ్యాంకుకు కలదు.
6. పాటదారుడు సరైన గుర్తింపు కార్డు మరియు చిరునామా రుజువులను ప్రథమంగా దాఖలు చేయుట తప్పనిసరి.
7. ఇతర ముఖ్య నియమనిబంధనల కొరకు ఆయా బ్రాంచిల నందు సంప్రదించగలరు.
8. ఆభరణాల అమ్మకంపై 1% వ్యాట్ (VAT) వర్తించును.
9. పైన తెలిపిన బ్రాంచిల ప్రకారం వేలం అమ్మకం ఆయా బ్రాంచ్‌లలో అదే తేదీన విడివిడిగా జరుగును.

తేది: 13.01.2016, ప్రదేశం: హైదరాబాద్ | సం/- బ్రాంచి మేనేజర్

Suryaamba Spinning Mills Limited

CIN NO. L18100TG2007PLC053831
Regd. Office : 1st Floor, Surya Towers, 105, S P Road, Secunderabad - 500 003
Corporate Office: A-101, Kanha Apartment,128, Chhaoni, Katol Road, Nagpur -440 013 (MS)

Unaudited Financial Results for the Quarter Ended 31st December, 2015 *(Figures in Rs. in Lakhs)*

Particulars	Quarter Ended			Year to Date		Year Ended
	31-12-2015	30-09-2015	31-12-2014	31-12-2015	31-12-2014	31-03-2015
Part I	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
1. Income from Operations						
(a) Net Sales / Income from Operations	3,958.42	4,174.28	3,197.29	11,147.16	10,877.52	14,659.95
(b) Other Operating Income	-	-	-	-	-	-
Total Income from Operations	**3,958.42**	**4,174.28**	**3,197.29**	**11,147.16**	**10,877.52**	**14,659.95**
2. Expenses						
(a) Cost of Raw Material Consumed	2,192.09	2,441.04	2,473.07	7,099.45	7,902.68	10,092.35
"(b) Change in Inventories of Finished Goods, Work-in Progress and Stock in Trade"	405.73	410.80	(443.77)	60.19	(507.42)	(153.38)
(c) Employee Benefit Expenses	338.05	330.85	322.89	1,045.53	895.77	1,208.42
(d) Depreciation and Amortization Expenses	85.37	85.02	67.30	255.18	207.18	357.21
(e) Other Expenditure	748.73	800.64	645.42	2,275.34	1,958.37	2,672.76
Total Expenses	**3,769.97**	**4,068.35**	**3,064.91**	**10,735.69**	**10,456.58**	**14,177.36**
3. **Profit from Operations before Other Income, Finance Cost and Exceptional Item (1-2)**	**188.45**	**105.93**	**132.38**	**411.47**	**420.94**	**482.58**
4. Other Income	112.22	67.56	58.72	236.64	196.34	256.53
5. Profit before Finance Cost and Exceptional Item(3+4)	300.67	173.49	191.09	648.11	617.28	739.12
6. Finance Cost	125.88	122.48	121.48	368.06	342.47	462.20
7. Profit after Finace Cost but before Exceptional Items (5-6)	174.79	51.01	69.61	280.05	274.81	276.92
8. Exceptional Item	Nil	Nil	Nil	Nil	Nil	Nil
9. Profit(+)/(Loss)(-) from ordinary Activities before Tax (7-8)	174.79	51.01	69.61	280.05	274.81	276.92
10. Tax Expenses	92.62	-	-	92.62	-	95.86
11. **Net Profit(+)/(loss)(-) from ordinary Activities after tax(9-10)**	**82.17**	**51.01**	**69.61**	**187.43**	**274.81**	**181.06**
"12. Paid-up Equity Share Capital (Face Value of the Share is Rs. 10/- each fully paid up)"	293.19	293.19	293.19	293.19	293.19	293.19
13. Reserves excluding Revaluation Reserves as per Balance Sheet of Previous accounting Year"	-	-	-	2,038.82	2,103.64	1,851.37
14.Earning Per Share (EPS)	-					
(a) Basic and diluted EPS before Extraordinary items for the period, for the year to date and for the previous year (not to be annualized)	2.80	2.32	5.01	6.39	8.82	4.38
(b) Basic and diluted EPS after Extraordinary items for the period, for the year to date and for the previous year (not to be annualized)	2.80	2.32	4.24	6.39	7.47	3.71
PART-II						
A. PARTICULARS OF SHAREHOLDING						
1. Public Shareholding						
- No. of Shares	795,168	795,168	795,168	795,168	795,168	795,168
- Percentage of Shareholding	27.12%	27.12%	27.12%	27.12%	27.12%	32.04%
2. Promoters and promoters group Shareholding						
a) Pledged/Encumbered						
- Number of Shares	204,820	204,820	204,820	204,820	204,820	204,820
- Percentage of Shares (as a % of the total shareholding of promoter and promoter group)	9.59%	9.59%	9.59%	9.59%	9.59%	12.14%
- Percentage of Shares(as a% of total share capital of the company	6.99%	6.99%	6.99%	6.99%	6.99%	8.25%
b) Non-encumbered						
- Number of Shares	1,931,956	1,931,956	1,931,956	1,931,956	1,931,956	1,482,012
- Percentage of Shares (as a % of the total shareholding of promoter and promoter group)	90.41%	90.41%	90.41%	90.41%	90.41%	87.86%
- Percentage of Shares(as a % of total share capital of the company	65.89%	65.89%	65.89%	65.89%	65.89%	59.71%
B. INVESTOR COMPLAINTS						
Pending at the beginning of the quarter	1	2	Nil	Nil	Nil	Nil
Received during the quarter	2	1	Nil	7	Nil	Nil
Disposed of during the quarter	2	2	Nil	6	Nil	Nil
Remaining unresolved at the end of the quarter	1	1	Nil	1	Nil	Nil

Notes :

1) The above results were reviewed by the audit committee and taken on record by the Board of Directors at their meeting held on 13th January, 2016
2) The Segment reporting as defined in Accounting Standard-17 is not applicable, as the operations of the Company are related to one Segment i.e. Yarn
3) Previous Accounting period's figures have been grouped / regrouped whereever considered necessary.

For and on behalf of Board
For **Suryaamba Spinning Mills Ltd.**

Virender Kumar Agarwal
(Managing Director)
DIN : 00013314

Date :13.01.2016
Place : Nagpur